United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-3,Issue-3 ;July, Aug & Sept),2026

త్రిగుణాత్మక సంవేదన మృదులగారి ఊట కవితా సంకలనం

ప్రొఫెసర్ కె. కృష్ణమూర్తి
తెలుగుశాఖ అధ్యక్షులు, MVS ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలమూరు

Article Received:12-08-2026 Article Modified:16-09-2026
Article Accepted:28-09-2026 Article Published:30-09-2026
DOI:10.37854/UIJMR.2026.3.3.219

1. పరిశోధన సారాంశం (Abstract):

ఈ పరిశోధనా పత్రం మృదుల రచించిన ఊట కవితా సంపుటి పై పరిశీలన ఈ సంపుటి ఒక సాధారణ ప్రేమ కవిత్వం కాదు. ఇది మనిషి అస్తిత్వాన్ని ప్రశ్నించే తాత్విక కవిత్వం, అమ్మను ఆరాధించే భక్తి కవిత్వం, ప్రేయసిని నిలబెట్టే శృంగార కవిత్వం, సమాజాన్ని నిలదీసే సామాజిక కవిత్వం, స్త్రీ అస్తిత్వాన్ని నిలబెట్టే కవిత్వం - వీటన్నింటి సమాహారం. ప్రతి ఖండికను ఉదాహరిస్తూ, వాటిలోని భావం, శిల్పం, ఈ పత్రం పరిశీలిస్తుంది.

Keywords: అస్తిత్వం, ప్రతిబింబం, అమ్మతనం, స్మృతి లేఖనం, ఇరు దరులు, తానే కవిత

2. ప్రవేశిక:

ఆధునిక తెలుగు కవిత్వంలో కవులు ఎక్కువగా ఒకే ఇతివృత్తానికి పరిమితమవుతున్నారు. కానీ మృదుల కవితా సంపుటి దీనికి భిన్నం. ఈ సంపుటిలోని కవితలు దశాబ్దాల అనుభవాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కవితల్లో ఎక్కడా గ్రాంథిక భాష లేదు, అంతా మనం మాట్లాడే మనదైన భాష

3. పరిశోధన లక్ష్యాలు:

1. ప్రతి ఖండికలోని ప్రధాన ఇతివృత్తాన్ని గుర్తించడం.
2. కవితా శిల్పంలోని ప్రతీకలు, పదచిత్రాలను విశ్లేషించడం.
3. ఈ కవితల్లోని సామాజిక బాధ్యతని వ్యక్తి బాధ్యతను గుర్తించడం
4. కవయిత్రి అంతరంగిక సౌదర్య ఆవిష్కరణ

4. ప్రధాన ఇతివృత్తాల వారీగా ప్రతి ఖండిక విశ్లేషణ:

A. అస్తిత్వవాద ఖండికలు

అతగాడు..... ఖండిక:

ఏకాంతుడని / ఎవరన్నారు? / మది నిండుగా / తలపుల కలవరింతై / శ్రీమతి ఉండగా! / ... / ఏకాంతుడెలా అవుతాడు / సీతా సమేతుడే కదా / తప్పక తారక రాముడే అవుతాడు!

United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-3,Issue-3 ;July, Aug & Sept),2026

ఇది ఈ సంపుటికి పునాది. 'అతడు' ఎవరు? కవయిత్రి తనను తాను ప్రశ్నించుకుంటుంది . బయటికి ఏకాంతంగా కనిపించినా, మది నిండా తలపులు ఉంటే అతడు ఏకాంతుడు ఎలా అవుతాడు? అతనిని ఒక్కోసారి గుబులుగా, ఒక్కోసారి యుగయుగాల దాహంగా భావిస్తుంది.

ఊరూ పేరూ లేనివాడు కాదు! లెక్కా పత్రం తెలియనివాడు కాదు! తనో ప్రత్యేకం, తనదంటూ ఒక శాస్త్రం, శూన్యం తన సొంతం, కాలం తన దాసోహం!_

సమాజం దృష్టిలో ఊరూ పేరూ లేనివాడు కాదు తనకు తానే ఒక శాస్త్రం, తనకు తానే ఒక ప్రపంచం. ఆఖర్లో _కలమే కులంగా గుణమే గోత్రంగా సత్యమే మతంగా తత్వమే అంతిమంగా బ్రతికేవాడు అనడం - మృదుల తనను తాను 'అక్షర' స్వరూపంగా చెప్పుకోవడం.

B. ప్రేమతత్వ కవితలు

ప్రతిబింబాన్ని...

ఎంతకీ / అర్థం చేసుకోవెందుకు / మళ్ళి మళ్ళి చదివి / అర్థం చేసుకోవడానికి / తనేమైనా / నారికేళ పాకమా? / కదళీ పాకమేగా! / తనకి మున్న / లాలిచూపులోనే / ఆత్మయ్యావంటుంది / పైగా / నీ అద్దంగినని / ఆత్మ భాగానికి సరిస / పూరకమవ్వాలనుకుంటుంది!_

స్త్రీని ఒక అర్థంకాని అంశంగా జటిలమైన కావ్యంగ చూడడంకాదు ఆమెను అర్థం చేసుకోవడానికి మళ్ళి మళ్ళి తనను చదవాలసిన అవసరం లేదు . ప్రేయసి కేవలం శరీరం కాదు, ఆత్మకు పూరకం. ఇక్కడ ప్రేమ శారీరకం నుండి ఆధ్యాత్మిక స్థాయికి వెళుతుంది.

నాయిక

పోని తను నీకు / మౌనశిలయే కావచ్చు / కాని ప్రతిరోజూ శిల్పంగా / నీ వాకిలిలో నిల్చింది / నీ నీడ నేనేనని! / వినిపించింది / నువ్వే ప్రాణంపై / పరమార్థమైన క్షణాలు / అంతరిక్షాన ముపుటుంటే / అంతరిక్షం చేసుకుంది / ఆత్మబంధువులో!_

ఇది ఈ సంపుటిలోని శిల్పపరంగా గొప్ప ఖండిక. ప్రేయసిని శిలగా కాకుండా శిల్పంగా చూడడం. ఆమె కేవలం మోసే బరువు కాదు, చెక్కాల్సిన శిల్పం. చివర్లో చివరకు / ఆటుపోట్ల కెరటమైనా / నీ తీరాన్ని చేరాలని చూసింది / సాగరకన్యకనై / నిన్ను కలిసే తీరాలని! -

ఇక్కడ ప్రేయసి ఒక కెరటం, కవి సాగరం. ఇది తిలక్ యొక్క సముద్ర ప్రతీకకు దగ్గరగా ఉంది.

తను నీకు / నడిచే దేహమే కావచ్చు / కాని ప్రతిసారి మనిషిగా నీకై తపించింది / నేనున్నానని!_

ప్రేయసి ఉనికిని ప్రశ్నించే ఖండిక. ఆమె శరీరం కాదు, మనసుకి భరోసా అని చెప్పడం శిఖరాయమానంగా ఉంది

రాధాలాపనలో...

ప్రతి ఝాము / ఒత్తిగిలిన నిదురలో / దిగులైన మనసుతో వాలిందేమే... / తెల్లవారుఝాముల / చుక్కల ముగ్గులను / రంగవల్లులుగా మార్చలేకపోయింది!_

ఝాము మూడుగంటల కాలవ్యవది. ఒకరోజుకు ఎనిమిది ఝాములు. ప్రతీ ఝాములో స్త్రీ త్యాగం ఇందులో ప్రధానం. ముఖ్యంగా ఇది రాధా తత్వం. రాధ ప్రేమలో దిగులు కూడా రంగవల్లి అవుతుంది. ఇది భారతీయ భక్తి సాహిత్యం + ఆంగ్ల రొమాంటిసిజం కలయిక.

United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-3,Issue-3 ;July, Aug & Sept),2026

వేదనా స్వప్నం

గాయమైనా ఫర్వాలేదు / కాలం చేసే కొత్త గాయాలకు / ప్రతిదీ గతమైపోతుంది!_

నిరాశ వాద దృక్పథంలో నుంచి ఆశావాద దృక్పథాన్ని బలపరచడంలో కవయిత్రి చూయించిన కవన చాతుర్యం ఇందులో కనిపిస్తుంది. గాయాలని గేయాలుగా మార్చుకునే నైపుణ్యం ఈ కవిత్వంలో దర్శనమిస్తుంది. కవయిత్రి మానసిక పరిపక్వతకు పరిపూర్ణ అనుభవానికి ఈ కవితను దృశ్యంగా పేర్కొనవచ్చు.

అమ్మతనం

అమ్మ కదా / రుణానుబంధమే / సృష్టికి నాందిగా / అందరి జీవితాల్లో ఉండిపోతుంది / ఆజన్మాంతం మనలో నిండిపోతుంది!!_

ఈ సంపుటిలో అత్యంత భావోద్వేగ ఖండిక ఇది. అమ్మను నిర్వచించలేము. అమ్మ కొట్టినా, తిట్టినా అది అందమే అల్లుకున్న బంధమే. అవును ..... ఎందరో మనలో / కొత్తగా పాతగా / గురుతుగా / కాని అమ్మ మాత్రం / శాశ్వతంగా అందరికీ నిడగా!! - ఎందరో గురువులు వస్తారు పోతారు, కాని అమ్మ నీడలా ఉంటుంది. గొడుగై కాస్తుంది. శాశ్వతమైన మన శ్వాసొతుందని చెప్పడంలో మృదుల అవ్యాజమైన అమ్మ ప్రేమతత్వం అర్థం చేసుకున్నా తీరు కనిపిస్తుంది. ఇది తెలుగు సాహిత్యంలో అమ్మ పై వచ్చిన గొప్ప ఖండికల్లో ఒకటి.

సామాజిక, తాత్విక చింతన

ఇరు దరులు

ఇది / నీ కిచ్చిన / నువ్వు మెచ్చిన మనసు / అప్పుడు / నీలో లీనమై / నీకే నేనైన మనసు / ఇరువురి మనసులు / విడదీయలేని / నడి సముద్రాలు!_

ఇద్దరు వ్యక్తుల మనసుల మధ్య దూరం. ఒకప్పుడు ఒకటిగా ఉన్న మనసులు, ఇప్పుడు భారమై దూరమైన తీరు. ఇది ఆధునిక స్త్రీ పురుషుల సంబంధాలపై వ్యాఖ్యానం.

సుళభభవ

నువ్వు రైతుబిడ్డవు / నీ కరుణ నాగలిగా రూపొందింది / మొలకెత్తే విత్తనాలన్నిటికి / ఇంటిపేరుగా భూమి వేరునే / అందించింది!_

రైతును కవిత్వీకరించిన ఖండిక. రైతుది కరుణ కాదు అది నాగలి. అతని కరుణ భూమిని చిల్చి విత్తనానికి చోటిస్తుంది. ఇది అభ్యుదయ కవిత్వ ప్రభావం.

స్మృతి లేఖనం

నీ ఎడబాటు / తనకు జ్ఞాపకమే/ తీయగాను చేదుగాను / క్షణం క్షణం / బరువెక్కిన ఊహలను / అక్షరాలుగా పేర్చి/ ఘడియకో జాబు జవాబుగా పంపింది

చిన్న మాటల్లో పెద్ద తాత్వికత. ఎదుటివారి ఎదురుచూపు తనకు జ్ఞాపకం అవ్వడం - ప్రేమలో జ్ఞాపకాల ప్రాముఖ్యతనే కాదు బరువెక్కిన గుండెలో నిండిన అనుభూతుల ఆర్ధతను అక్షరబద్ధం చేయడం ఇందులో కనిపిస్తుంది. ఇది వైయక్తిక అనుభూతిలో తడిసిన ఆలోచనకు సంబంధించిన కవిత

కాలముచ్చిన బహుమతి

United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-3,Issue-3 ;July, Aug & Sept),2026

పుస్తకాన్ని నా చేతికిచ్చి / ప్రతి పేజీని తిరగేయమన్నావు / ఫలితమే... / జీవితమనే అనుభవాలు / పూల రెక్కలై విరిసి / పరిమళాన్ని వెదజల్లుతున్నాయి_

జీవితాన్ని పుస్తకంలో పోల్చడం. పుస్తకం చదవడం అంటే జీవితాన్ని చదవడం. ఇది ఇంగ్లీష్ లోని Book of Life మెటాఫర్ పోలిక. పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని మనిషిని జీవితాన్ని సమూలంగా మార్చే జ్ఞాన సౌధాలుగా వివరించారు. అట్లాగే

నువ్వు నన్ను గుర్తించాకే/ ఆరు కాలాల మనిషినయ్యాను/ ఆరు రుచుల కావ్య కన్యకనయ్యాను.

అనడం మృదుల గారి గొప్ప అభివ్యక్తికి పరాకాష్ట.

ఓడి గెలిచే కలల స్నేహం

చేదు జ్ఞాపకం అయితే / పోనిలే.../ నిర్లక్ష్యం చేయగలను!నువ్వో సత్యానివి / దాచలేని నిజానివి/ నా జీవిత లక్ష్యానివి!

కలల స్నేహం - కలలు ఒడిని గెలుస్తాయి. నిరీక్షణలో కూడా ఓదార్పు నిస్తాయి. కాని నీవు సత్యానివి నాలో దాచలేని నిజానివి నా జీవిత పరమార్థానివి నా లక్ష్యానివి. నాలో అంతా నీవే అన్న మాటలు ప్రేమైక జీవన సౌదర్యానికి నిదర్శనం.

కవితా శిల్పం - సంభాషణలు:

మృదుల కవితల్లో సంభాషణలు చాలా సూటిగా ఉంటాయి. "నా జూడ నీవెనని", "అమ్మంటే అమ్మే". మంచి వ్యావహారిక శైలి ఎక్కడా కృత్రిమత్వం లేని కవితా సంపుటి.

6. ముగింపు:

మృదుల ఈ సంపుటి ద్వారా తాను కేవలం పరిశోధకులు మాత్రమే కాదు, ఒక తాత్విక కవయిత్రిగా నిరూపించుకున్నారు. ఈ కవితా ఖండికలలో వర్తమాన సమాజం లోని అన్ని కోణాలను స్పృశించారు . ప్రతి ఖండిక ఒక ప్రతిబింబం - కవి మనసుకు ప్రతిబింబం.

గ్రంథసూచిక:

మృదుల, పోరెడ్డి : ఊట హృదంతరంగం, సెప్టెంబర్, 2026- మృదుల పబ్లికేషన్, హైదరాబాద్